అదనపు భవనాల నిర్మాణం కోసం ప్రతిపాదనలు

ప్రజాశక్తి - కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఇంజినీరింగ్, ఫార్మసీ, మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ వంటి కోర్సులు నూతనంగా తీసుకురావడం తోపాటు అదనపు భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వానికి నివేదించనున్నట్లు విశ్వవిద్యాలయ విసి ఆచార్య అల్లం శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మ, ప్రిన్సిపల్ క్యాంపస్ కాలేజీ, ప్రొఫెసర్ టి.శ్రీనివాస్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జయరామిరెడ్డి, హెచ్ఒడిఎస్, పిఎం-ఉషా సభ్యులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర విద్య మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కడపకు మంగళవారం కలసి అభ్యర్థించనున్నామని తెలిపారు. ఎంబిఎ బ్లాక్‌ను పూర్తి చేయడానికి నిధుల మంజూరు, క్యాంపస్‌లోని అసంపూర్తిగా ఉన్న అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, ఇతర బ్లాక్‌లు పూర్తి చేయడానికి నిధుల కోసం అభ్యర్థన చేస్తామన్నారు. విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ల పెరుగుదల, తరగతుల పర్యవేక్షణ గురించి చర్చించారు.

'అన్నమయ్య'ను నిర్మించే బాధ్యత కూటమిదే



ప్రజావేదికలో మాట్లాడుతున్న సిఎం

పింఛను ఇవ్వడం.. ఓ బాధ్యత
వైసిపికి ఓటేసి జిల్లా అడుగుతారా!
మూడేళ్లలో కడప, రైల్వేకోడూరుకు కృష్ణాజలాలు
రాజంపేట ప్రజావేదికలో సిఎం చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

అన్నమయ్య రిజర్వాయర్‌ను పున:నిర్మించే బాధ్యత కూటమి సర్కారుదేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. సోమవారం అన్నమయ్య జిల్లా రాజంపేట మండల పరిధిలోని కె.బోయనపల్లిలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ, కార్యకర్తల సమావేశం, పేదలసేవలో..ప్రజావేదిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పింఛన్ పంపిణీ చేసిన అనంతరం దోబీఘాట్లను సందర్శించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై అడిగి తెలుసుకున్నారు. దోభీఘాట్లలో షెడ్లు నిర్మించాలని రజకులు కోరగా, వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన ప్రజావేదిక చేరుకుని స్టాళ్లను పరిశీలించి ప్రసంగించారు. వైసిపి హయాంలో గల్లంతైన అన్నమయ్య రిజర్వాయర్‌ను నిపుణుల సూచనలు, సలహా మేరకు యథాతథంగా నిర్మించే బాధ్యత కూటమి సర్కారు తీసుకుంటుందన్నారు. పింఛన్ ఇవ్వడం దానం, ధర్మం కాదని సామాజిక బాధ్యత అన్నారు. జిల్లాలో 1,20,187 మందికి రూ.101 కోట్లు పంపిణీ చేశామని తెలిపారు. పేదరిక నిర్మూలనకు వెలుగు, డ్వాక్రా వంటి స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రాన్ని పున:నిర్మాణం చేయడానికి అందరి సహకారం అవసరమని భావించి ముందుకెళ్తే 90 శాతం స్ట్రైక్‌రేట్ ఫలితాలు సాధించామని చెప్పారు. రాయలసీమను హార్టీ హబ్‌గా మారుస్తామని తెలిపారు. గోదావరి నుంచి రెండు వేల టిఎంసిలు సముద్రం పాలవుతున్నాయన్నారు. రాయలసీమలోని కుప్పానికి కృష్ణాజలాలను తీసుకెళ్లామని, రెండో ఏడాది చిత్తూరు, మదనపల్లి, పీలేరు, గాలేరు-నగరి, మూడోఏడాది కడప, రైల్వేకోడూరుకు సైతం నీళ్లిస్తామని తెలిపారు. ప్రతిఏటా ఒన్ ఫ్యామిలీ..ఒన్ ఎంటర్ ప్రెన్యూర్ సాధిస్తామన్నారు. మోసం చేసిన వైసిపికి ఓటేసి రాజంపేటను జిల్లాను చేయడమంటే ఎలా అని వ్యాఖ్యానించారు. భద్రాచలం పోయిన తర్వాత ఒంటిమిట్ట రామాలయాన్ని టిటిడి దత్తకు తీసుకుని అభివృద్ధి చేస్తోందని తెలిపారు. రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి జగన్మోహన్‌రాజు ప్రతిపాదన మేరకు రాజంపేటకు మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. పి4 ద్వారా సామాజిక అసమానతలు తగ్గించడమే ఆశయమని చెప్పారు. అంతకుముందు పెద కారంపల్లికి చెందిన వికలాంగురాలు సుమిత్రమ్మకు పింఛన్ అందించారు. అనంతరం రాజం పేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్‌రాజు రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలన్నారు. మెడికల్ కళాశాల మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ రహదారులు నిర్మిస్తున్నారని, రాష్ట్ర రహదారి, గ్రీన్‌ఫీల్డ్ రహదారిని కలుపు రింగురోడ్డు ఏర్పాటు చేయడం ద్వారా రాజంపేట అభివృద్ధి చెందుతుందని విజ్ఞప్తి చేశారు. అనంతరం పి4 పథకం కింద బోయనపల్లికి చెందిన కల్యాణి, ఏసమ్మ కుటుంబాలను ఆదుకునే బాధ్యతలను యు.సుబ్రమణ్యం, ఎస్.వెంకటరమణ అనే మార్గదర్శులకు

పింఛను పంపిణీ చేస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

అప్పగించారు. అంతకుముందు ఈ ఏడాది ఫిబ్రవరిలో సంబేపల్లిలో నిర్వహించిన పేదల సేవలో కార్యక్రమం సందర్భంగా లోకేష్, వెంకటరమణ అనే మార్గదర్శులు పి4 ద్వారా రూ.7.50 లక్షలతో ఇళ్లు కట్టించి ఇచ్చారని, ఇళ్ల ఓపెనింగ్ కార్య క్రమానికి హాజరు కావాలని లబ్ధిదారులు కోరారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి, జిల్లా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, కలెక్టర్ చామకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, రాజంపేట సబ్‌కలెక్టర్ భావన, పెద్దఎత్తున కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యారు.

దోబీఘాట్లను పరిశీలిస్తున్న చంద్రబాబు

వికలాంగురాలిని పరామర్శిస్తున్న సిఎం

చిత్రమాలికను పరిశీలిస్తున్న చంద్రబాబునాయుడు

ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటా

ప్రజాదర్బార్‌లో మాజీ సిఎం జగన్

సమస్యలు వింటున్న జగన్

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

మంచి రోజులు వస్తాయని ఎవరు అధైర్య పడకుండా ఉండాలని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి అన్నారు. పులివెందులలో మూడు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం బెంగళూరు నుంచి హెలికాప్టర్ ద్వారా పులివెందుల చేరుకొని వైసిపి కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు నుంచి విజ్ఞప్తులను స్వీకరించి మీ సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తామని తెలిపారు. ప్రభుత్వం వినకపోతే పోరాటాలు చేసే దానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు తెలుసుకున్నారు. ఏ కార్యకర్తకు అన్యాయం జరిగినా నేనున్నానని వారికి భరోసా ఇచ్చారు. కూటమి నాయకులు దాడులకు ఎవరు భయపడకూడదని ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై పోరాడాలని వారికి సూచించారు. మంగళవారం ఉదయం తన తండ్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయకు వెళ్లి వైఎస్ఆర్ సమాధి వద్ద కుటుంబ సభ్యులతో కలిసి నివాళులు అర్పించనున్నారు. అనంతరం పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. పులివెందులకు వచ్చిన జగన్మోహన్‌రెడ్డికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. భాకరాపురంలోని హెలిప్యాడ్ దగ్గర మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, కడప ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి, కడప నగర మేయర్ కె.సురేష్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గండికోట శ్రీకాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వైఎస్.మనోహర్‌రెడ్డి, అభిమానులు కార్యకర్తలు పుష్పగుచ్ఛం, శాలువాలులతో స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున అభిమానులు సెల్ఫీల కోసం నిలబడ్డారు. ప్రతి ఒక్కరితో సెల్ఫీలు తీసుకున్నారు.

'అన్నమయ్య'కు శాశ్వత పరిష్కారం చూపాలి

పిసిసి అధ్యక్షులు షర్మిల

ప్రజాశక్తి-కడప

రాజంపేటకు రెండు సార్లు వచ్చి పోయినా ప్రాజెక్ట్ పనులకు మోక్షం లేదని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల అన్నారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం ఆమె కడపకు వచ్చారు. స్థానిక డిసిసి కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకు పోయి ఐదేళ్లుదాటినా పునర్ నిర్మాణానికి దిక్కులేదని తెలిపారు. రాజంపేట వేదికగా మళ్లీ మాయమాటలు చెప్పారు తప్పిస్తే ప్రాజెక్ట్ నిర్మాణంపై దిశానిర్దేశం లేకపోవడం శోచనీయమన్నారు. అన్నమయ్య కన్నీటి వ్యథకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఐదేళ్లుగా నీటి నిల్వ లేక 30 వేల ఎకరాలకు సాగునీరు పారడం లేదన్నారు. లక్షమందికి తాగునీరు అందలేదని తెలిపారు. వెంటనే పూర్తి స్థాయి నిధులు కేటాయించి అన్నమయ్య ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలని, డ్యామ్ ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు హామీల మేరకు పూర్తి స్థాయి జరగాలని డిమాండ్ చేస్తున్నామని పేర్కొ న్నారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 39 మందిని బలిగొన్న ఘోర విపత్తులో జరిగిన నష్టాన్ని పూడ్చే మనసు ప్రభుత్వాలకు లేదని విమర్శించారు. సర్వం కోల్పోయిన నిరాశ్రయులను నేటికి ఆదుకోలేదని చెప్పారు. గత వైసిపి, ప్రస్తుత కూటమి ప్రభుత్వాలు కలిసి అన్నమయ్య ప్రాజెక్ట్‌ను అనాథ ప్రాజెక్ట్‌గా మార్చారన్నారు.

ఇడుపులపాయలో షర్మిల బస

వేంపల్లె : జిల్లా పర్యటనలో భాగంగా మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న గెస్ట్‌హౌస్‌లో పిసిసి అధ్యక్షులు షర్మిల బస చేశారు. సోమవారం కడపకు కుటుంబ సభ్యులతో విచ్చేసిన ఆమె కడపలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో షర్మిలతో పాటు కుమారుడు రాజారెడ్డి, కోడలు అట్లూరి ప్రియా, కుమార్తె అంజలి, వైఎస్ఆర్ సతీమణి విజయమ్మ బస చేయడంతో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మంగళవారం ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్‌కు కుటుంబ సభ్యులతో కలిసి షర్మిల, మాజీ సిఎం జగన్ నివాళ్ళు అర్పించనున్నారు.

వ్య.కా.స జాతీయ కౌన్సిల్
సమావేశాలను జయప్రదం చేయండి
- సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి

ప్రజాశక్తి -ప్రొద్దుటూరు

కడప నగరంలోని హరిత హోటల్‌లో ఈనెల 8, 9, 10 తేదీలలో నిర్వహించబోయే అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ కోరారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశాలకు కేరళ, పశ్చిమ బెంగాల్, త్రిపుర, రాజస్థాన్, తమిళనాడు తదితర 22 రాష్ట్రాల ప్రతినిధులతో పాటు కేరళ ప్రభుత్వ చైర్పర్సన్ మాజీ ఎంపీ విజయ రాఘవన్, ప్రస్తుత రాజ్యసభ సభ్యులు డాక్టర్ శివదాసన్, బెంగాల్, త్రిపుర మాజీ మంత్రులు హాజరవుతున్నారన్నారు. దేశంలో ప్రజలు 68 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో జీవిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రజలకు వ్యవసాయం ప్రధాన వృత్తి అన్నారు, పాడి పరిశ్రమ ప్రధాన వృత్తిగా ఉందన్నారు. వ్యవసాయం లాభదాయకంగా లేదని పాడి పరిశ్రమ మూత పడిందని పాలక ప్రభుత్వాలు ఆదుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తు తరాలకు ఆహార ధాన్యాల కొరత రానుందని హెచ్చరించారు. కేంద్రంలోని బిజెపి ఎన్‌డిఎ ప్రభుత్వం రాష్ట్రంలోని టిడిపి, జనసేన, బిజెపి కూటమి పాలక ప్రభుత్వాలు ఊహాజనిత అభివృద్ధి పేరిట గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. రాజ్యసభలో బిజెపికి బలం లేక ప్రజాస్వామిక పద్ధతుల్లో ఆడియన్స్ రూపంలో చట్టాలు చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో భూకబ్జాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, చేతి వృత్తిదారులు, మైనారిటీ, ఒంటరి మహిళల, పేద రైతులు భూములను అన్యాక్రాంతం చేసుకుంటున్నారని చెప్పారు. జిల్లాలోని అధికారులు రాజకీయ ఒత్తిళ్ళను ఎదుర్కొంటున్నారని, తప్పుడు పనులు చేయలేక సెలవులు పెట్టి పోతున్నారని పేద ప్రజలు కోర్టులో న్యాయపోరాటాలకు సంసిద్ధం కావాల్సిన దుర్గతి ఏర్పడిందని అన్నారు. సమావేశంలో సిపిఎం ప్రొద్దుటూరు పట్టణ కార్యదర్శి సత్యనారాయణ, పట్టణ కమిటీ సభ్యులు సాల్మన్, విజయకుమార్, విశ్వనాథ్, డేవిడ్ రాజ్ ,రాఘవ, రామసుబ్బమ్మ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

దోబీఘాట్లకు నిధులు మంజూరు చేయాలి

వినతి పత్రం అందజేస్తున్న చేలో రవి

ప్రజాశక్తి - కడప : కడప నగరంలోని ఆరు దోబీఘాట్లకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం కడప నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ చెన్నకేశవరెడ్డికి జిల్లా రజక సంఘం అధ్యక్షులు చేలో రవి వినతిపత్రం సమర్పించారు. నగరంలోని రజకుల కష్టాలు, దోబీ ఘాట్‌ల అవసరం గురించి ఈ సందర్భంగా కమిషనర్‌కు వివరించారు. నకాష్, చిన్నచౌక్, ద్వారక నగర్‌లోని దోబీ ఘాట్లకు మరమ్మతు చేయించాలన్నారు. నగరంలో రజకుల జనాభా పెరిగినందున 70శాతం మంది రజకులు తమ వృత్తి మీద ఆధార పడి జీవిస్తున్నారని చెప్పారు. రవీంద్రనగర్, మోచంపేట, బాలాజీనగర్, పాతకడప నబికోట, ఎర్రముక్కపల్లి ప్రాంతాలవారికి వేరువేరుగా దోబీ ఘాట్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇన్‌ఛార్జి కమిషనర్ స్పందిస్తూ బిసి కార్పొరేషన్ వారికి ఈ విషయం తెలియజేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు సి. కృష్ణమూర్తి, ఏరికలయ్య, శేషు పాల్గొన్నారు.

సాధనతో అందమైన చేతిరాత

ప్రజాశక్తి- కడప అర్బన్ : అందమైన అక్షరాలు చేతిరాతతోనే సాధ్యమని కడప మండల విద్యాశాఖాధికారి-1 ఎస్. రఫీక్ అహ్మద్ పేర్కొన్నారు. సోమవారం కడప నగరం సాయిపేటలోని నగరపాలక 8వ వార్డు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో 'క్యాలీగ్రఫీ' ప్రత్యేక శిక్షణ శిబిరం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ చూసిన వెంటనే ఆకట్టుకునేలా రాయడం కొంతమందికే సాధ్యమని, సాధన చేస్తే అందరికీ ముత్యాల్లాంటి అక్షరాలు రాయడం సాధ్యమవుతుందన్నారు. ఎంఇఒ-2 ఎస్. ఇర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ రాత బాగుంటే మంచి మార్కులు వస్తాయన్నారు. ప్రతి విద్యార్థి బాగా శిక్షణ పొంది రాతమార్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ చైర్ పర్సన్ ఓ. కవితా సుధారాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాది నాగరాజుపాఠశాల యాజమాన్య కమిటీ చైర్‌పర్సన్ రాధిక, ఉపాధ్యాయులు ప్రభుకుమార్, రేణుక, ఆసిఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రాగా ముగిసిన చిత్తూరు, కడప మ్యాచ్‌లు

ప్రజాశక్తి - కడప : జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎసిఎ సౌత్ జోన్ అండర్ - 23 మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా కెఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో చిత్తూరు, కడప జట్ల మధ్య మూడు రోజుల పాటు జరిగిన బ్యాచ్ డ్రాగా ముగిసింది. మొదటి ఇన్నింగ్స్‌లో చిత్తూరు జట్టు 589 పరుగులు చేసింది. ఒక వికెట్ నష్టానికి 99 పరుగుల ఓవర్ నైట్ కోరుతూ చివరి రోజు బ్యాటింగ్ ప్రారంభించిన కడప జట్టు 117.4 ఓవర్లలో 406 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది.మొదటి ఇన్నింగ్స్‌లో చిత్తూరు ఆధిక్యత సాధించింది.

రిమ్స్ సిఐగా రామకృష్ణారెడ్డి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - కడప అర్బన్ : రిమ్స్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా గా రామకృష్ణా రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో కమలాపురం, ప్రొద్దుటూరు వన్ టౌన్ స్టేషన్ లో పని చేశారు. ఇక్కడ పని చేస్తున్న సిఐ సీతారామిరెడ్డి పులివెందులకు బదిలీ అయ్యారు.

వైవీయూ అసోసియేట్ ప్రొఫెసర్‌కు మదర్ థెరిసా అవార్డు

ప్రజాశక్తి- కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయంలో బిజినెస్ మేనేజ్‌మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. సరితకు 'మదర్ థెరిసా' అవార్డు లభించింది. మదర్ థెరిసా పుట్టినరోజు వేడుకల సందర్భంగా విజయవాడలోని ఎక్స్-రే లిటరరీ కల్చరల్, సర్వీస్ ఆర్గనైజేషన్ ఈ అవార్డును ప్రదానం చేసింది. సమాజానికి ఆమె చేసిన అంకితభావ సేవల ఆధారంగా ఈ గుర్తింపు లభించిందని విశ్వవిద్యాలయ విసి ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్ ప్రశంసించారు. సహచర అధ్యాపకులు అభినందించారు.

ట్రావెల్స్ బస్సులను రెగ్యులర్‌గా తనిఖీలు చేయాలి

ప్రజాశక్తి- కడప అర్బన్ : జిల్లాలోని ప్రయివేటు ట్రావెల్స్ బస్సులను రవాణా శాఖా అధికారులు రెగ్యులర్‌గా తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ట్రావెల్స్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ కోరారు. సోమవారం కడపలో ఆర్‌టిసి బస్టాండు వద్ద ఉన్న జిల్లా కార్యాలయలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రయివేట్ ట్రావెల్స్ బస్సులు తరచూ ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు చూస్తున్నామన్నారు. జిల్లాలో హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు, చెన్నై వంటి ప్రాంతాలకు ట్రావెల్స్ బస్సులు వెళుతూ ఉన్నాయని పేర్కొన్నారు. పండగల పూట అధిక ఛార్జీలు వసూలు చేసే యాజమాన్యాలు ప్రయాణికులకు భద్రత కల్పించడంలో విఫలం చెందుతున్నారని తెలిపారు. ప్రొద్దుటూరుకు చెందిన ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన చూశామని, చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఇప్పటికైనా రవాణా శాఖా అధికారులు తనిఖీలు నిర్వహించి నిబంధనలు విరుద్ధంగా నడుస్తున్న ప్రయివేట్ ట్రావెల్స్ బస్సుల యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన నిర్వహిస్తామని చెప్పారు. సమావేశంలో నగర కార్యదర్శి విజయ్, వంశీ పాల్గొన్నారు.

25 మంది కాంగ్రెస్‌లో చేరిక

ప్రజాశక్తి - కడప : పిసిసి అధ్యక్షులు వై.ఎస్. షర్మిల, డిసిసి అధ్యక్షులు ఎన్.డి. విజయజ్యోతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా జనరల్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ పీర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో కడప నగరంలోని 25 మంది కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరిలో 43వ డివిజన్ నుండి సయ్యద్ అబ్దుల్ రౌఫ్, 29వ డివిజన్ నుండి షేక్ మైనుద్దీన్ వంటి నాయకులు ఉన్నారు.

నేడు జిల్లాలో మంత్రి లోకేష్ పర్యటన

ప్రజాశక్తి - కడప అర్బన్ : విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఈనెల 2న జిల్లాలో పర్యటించనున్నారు. చింతకొమ్మదిన్నె మండలం జమాలపల్లిలో ఉదయం 10.45 గంటలకు సెంట్రల్ స్మార్ట్ కిచెన్ ప్రారంభోత్సవంలో పాల్గొననున్నారు. 11.15 గంటలకు పెండ్లిమర్రిలో గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, మధ్యాహ్నం 1.10 గంటలకు కొప్పర్తిలో ఇండస్ట్రియల్ హబ్ ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు చింతకొమ్మదిన్నెమండలంలోని బుగ్గేటి పల్లి గ్రామంలో పార్టీ క్యాడర్ మీటింగ్‌లో పాల్గొంటారు. సాయంత్రం 6 గంటలకు కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుని విజయవాడకు బయలుదేరి వెళ్తారు.

కిసాన్ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా చిన్నరామిరెడ్డి

ప్రజాశక్తి - కడప : కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులుగా బద్వేల్ నియోజకవర్గానికి చెందిన చిన్న రామిరెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా ఆయన్ను సోమవారం డిసిసి అధ్యక్షులు ఎన్. డి .విజయ జ్యోతి పార్టీ కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. ఇలాంటి పదవులు మరెన్నో రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ గౌస్ పీర్ పాల్గొన్నారు.

డాక్టర్ జమాల్‌వల్లికి సన్మానం

ప్రజాశక్తి - కడప : రాయల్ ఖరీం సేవా సమితి ఆధ్వర్యంలో డాక్టర్ జమాల్ బాషా దంపతులను సోమవారం కొండా సుబ్బయ్య శాలువాతో సన్మానించి పూల బొకే అందజేసి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొండ సుబ్బయ్య మాట్లాడుతూ మనకు చిన్న అనారోగ్య సమస్య వచ్చిన వెంటనే మన దగ్గర్లో ఉన్న డాక్టర్లను సంప్రదిస్తామని, వారు ఎంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా తమ వద్దకు వచ్చే ప్రజలను ఎంతో ఆప్యాయంగా పలకరించి పరీక్షించి చికిత్స చేస్తారన్నారు. జిల్లాలో డాక్టర్ జమాల్ బాషా ప్రముఖుడుగా వైద్యుడిగా మనలో ఒక మంచి మనిషిగా పేరు సంపాదించారన్నారు.

అనాథల ఆకలి తీరుద్దాం

ప్రజాశక్తి-కాశినాయన

ఏదిక్కు, మొక్కు లేని అభాగ్యులకు, అనాథలకు, ప్లాట్ పారంపైపడివున్న వారి ఆకలి తీర్చేందుకు అందరం కృషి చేద్దాదమని మన్నూరు ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత ల్యాబ్ రామమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని వివేకానంద సేవా ఆశ్రమంలో అనాథల మధ్య ఆయన జన్మదినవేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా అనాథలకు అన్న దానం చేసి, పండ్లు, స్వీట్స్ పంచి పెట్టారు. కార్యక్రమంలో దుర్గావాణి సేవాసమితి సభ్యులు నారాయణమ్మ,రత్నమ్మ, కత్తెరగండ్ల శివాలయం చైర్మన్ శ్రీని వాసులు, సురపురెడ్డి రమణారెడ్డి, వివేకానంద సేవాశ్రమం నిర్వాహకులు రామకృష్ణ రెడ్డి,తులసి, పాత్రికేయులు బాలస్వామి, కమల్, షరీఫ్, భాస్కర్ రెడ్డి,నరసింహులు, రామచంద్ర, బ్రహ్మయ్య, దాదాపీర్, గురుస్వామి, మనోహర్ రెడ్డి,సాల్మన్, శ్రీకాంత్,శేఖర్ పాల్గొన్నారు. **వల్లూరు :** గణేష్ ఉత్సవాల్లో భాగంగా వల్లూరు పడమటి వీధిన ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వల్లూరు నాలుగు రోజులుగా వినాయక మండపాల వద్ద ఐదుచోట్ల ఇంది రెడ్డి వెంకటరామిరెడ్డి, సతీమణి విజయ కుటుంబ సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆరు రోజులుగా వినాయకునికి విశేష పూజలు అందించి సోమవారం నిమజ్జనంతో ముగించారు. ఐదు వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఇంది రెడ్డి వెంకట రామిరెడ్డి వారి కుటుంబ సభ్యులను వినాకమయ్య కమిటీ సభ్యులు అభినందించారు.

వల్లూరు : అన్నదానం చేస్తున్న దాతలు

33 రకాల పాలసీలు ఎల్ఐసికే సాధ్యం

మాట్లాడుతున్న మేనేజర్ రవికుమార్

ప్రజాశక్తి - కడప అర్బన్ : బీమా రక్షణ, సంపద వృద్ధి, చిన్న పిల్లల చదువు, పెళ్లి భవిష్యత్ అవసరాలు, పెన్షన్ ఇలా వ్యక్తుల, కుటుంబాల అవసరాలకు తగ్గట్టు 33 రకాల పాలసీలను ఎల్ఐసి అందిస్తున్నదని కడప సీనియర్ డివిజనల్ మేనేజర్ జి.కె.ఆర్.వి. రవికుమార్ అన్నారు. సోమవారం ఎల్ఐసి డివిజనల్ కార్యాలయ సభాభవనంలో బీమా వారోత్సవాలు ప్రారంభిస్తూ మాట్లాడారు. బీమా మార్కెట్‌లో 65.81శాతం వాటాతో ఎల్ఐసి నంబర్ వన్ స్థానంలో ఉందనన్నారు. 99.98 శాతం డెత్ క్లెయిమ్‌లు చెల్లిస్తూ ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. 2025, జనవరి 20న ఒకే రోజు 24 గంటలలో అత్యధికంగా 5,88,107 పాలసీలు సేకరించి గిన్నిస్ ప్రపంచ రికార్డు సృష్టించిందని పేర్కొన్నారు. మార్కెటింగ్ మేనేజర్ పి. శ్యామ్ సుందర్ రావు మాటాడుతూ కడప డివిజన్ నవజీవన్ పాలసీ అమ్మకాల్లో జోన్‌లో, అమృత బాల్ పాలసీ అమ్మకాల్లో దేశంలో మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. కార్యక్రమంలో ఇతర మేనేజర్లు సత్య శ్రీనివాస్, సత్య ప్రసాద్, లక్ష్మీకా ంతమ్మ, యూనియన్ల ప్రతినిధులు రఘునాథ రెడ్డి, కిరణ్, వీరయ్య, వెంకట కృష్ణ, రామాంజనేయులు, రఫీఖ్ ఖాన్, అధికారులు హరీంద్ర, రమేష్, బాబు పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన

ప్రజాశక్తి - కడప అర్బన్ : ప్రజలకు నేత్రదానంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జమున, సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం రిమ్స్ ఒపి ఎదుట 40వ జాతీయ నేత్రదానా పక్షోత్సవాలు ఆప్తమాలజీ శాఖ ఆధ్వ ర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నేత్రాలు ప్రధానమని తెలిపారు. నేత్ర దాన ప్రతిజ్ఞ అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. డాక్టర్ లక్ష్మీ సుశీల, డాక్టర్ జ్ఞానప్రసూన, డాక్టర్ మాధవిలత, పాల్గొన్నారు.

కన్నెలవాగుచెరువులోకి వెళుతున్న నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే 'పుట్టా'

ప్రతి ఎకరాకూ సాగునీరు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రతి ఎకరాకూ సాగునీరు అందించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే తన లక్ష్యమని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కన్నెలవాగు చెరువును ఆయన పరిశీలించి, రైతులతో మాట్లాడారు. చెరువులకు నీరు నింపడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి తాగునీటి ఇబ్బందులు కూడా తొలగుతాయని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయాలన్నదే తన సంకల్పమన్నారు. ఏడాది పొడవునా రెండు పంటలు పండేలా సాగునీరు అందించడానికి తన శక్తి వంచన మేరకు చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, నీటి సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భూపేష్ సుబ్బరామిరెడ్డి

చంద్రబాబు నాయుడు భవిష్యత్ దార్శనికుడు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ముఖ్యమంత్రి చంద్రబాబు పేరు చిరస్థాయిగా మిగిలిపోతుందని జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 1995 సెప్టెంబర్ 1న మొదటిసారిగా మన ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారన్నారు. రాష్ట్ర చరిత్రలో 2025 సెప్టెంబర్ ఒకటికి 30 ఏళ్లు పూర్తి చేసుకున్న ఏకైక వ్యక్తి చంద్రబాబు అన్నారు. ఈ 30ఏళ్లల్లో 30 రకాల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఆయన కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు, నాయకులకు మార్గదర్శకమన్నారు. చంద్రబాబు అంటేనే ఒక విజన్ ఉన్న నాయకుడని ప్రపంచ దేశాలు చెబుతున్నాయన్నారు. అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలాగా చూసే నాయకుడు అని కొనియాడారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, పాపిరెడ్డి, శివరామిరెడ్డి పాల్గొన్నారు.

ప్రతి నెల 1వ తేదీ వచ్చిందంటే అవ్వతాతలకు, వితంతువులకు, వికలాంగులకు పండగ రోజని టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి అన్నారు. జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో సోమవారం ఆయన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో సీఎం సహాయ నిధి నుంచి వచ్చిన 36 మందికి రూ.15,12,120 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో వంగల నాగేంద్ర యాదవ్, రాయల్ కిరణ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లికార్జున, క్లస్టర్ బాలపుల్లారెడ్డి, బాలకృష్ణ, యార్డ్ చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

రైతులను అన్ని విధాలా ఆదుకుని, వారి అభ్యున్నతికి కృషి చేస్తామని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక మార్కెట్ యార్డ్ కార్యాలయంలో నూతన మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్‌గా రామసూరారెడ్డి, వైస్ చైర్మన్‌గా ఓబులేసు, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అజ్జుగుట్ట రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

12వ ఏటనే కావ్య సృష్టి చేసిన మహాకవి 'పుట్టపర్తి'

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

సరస్వతీపుత్ర, పద్మశ్రీ డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులు తన 12వ ఏటనే పెనుగొండ లక్ష్మి అనే కావ్యాన్ని రచించారని పుట్టపర్తి సాహితీ పీఠం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. పుట్టపర్తి 35వ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక శివాలయం సర్కిల్లో పుట్టపర్తి విగ్రహానికి పూలమాలవేసి పీఠం సభ్యులు నివాళి అర్పించారు. అనంతరం అనిబిసెంట్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో జింక సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రపంచంలో ఏ కవికి జరగని విధంగా తాను రచించిన కావ్యమే తనకు పాఠ్య గ్రంథంగా రావడం అపురూపమన్నారు. ఆయన 14 భాషల్లో పాండిత్యం సంపాదించి ఎనిమిది భాషల్లో కావ్య సృష్టి చేశారని కొనియాడారు. పుట్టపర్తి పీఠం ఉపాధ్యక్షుడు గోపాలకృష్ణ, డాక్టర్ రామాంజనేయులు రెడ్డి, తవ్వా సురేష్ రెడ్డి, కొత్తపల్లి శీను, ఆరవేటి చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు రాగి గీత, ఉపాధ్యాయుడు సుందరం పాల్గొన్నారు.

పుట్టపర్తి విగ్రహానికి పూలమాల వేస్తున్న సభ్యులు

క్రైం కార్నర్

పాత కక్షలతో కృష్ణయ్య యాదవ్‌పై దాడి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పాత కక్షలతో పులివెందుల పట్టణంలోని పాత సంత మార్కెట్ ఆవరణలో లింగాల మండలం బోనాల గ్రామానికి చెందిన కృష్ణయ్య యాదవ్ అనే వ్యక్తిపై పులివెందులలో నివాసం ఉంటున్న నాగరాజు యాదవ్ సోమవారం సాయంత్రం దాడి చేశాడు. దాడిలో కృష్ణయ్య యాదవ్ తలకు తీవ్ర గాయాలైనట్లు ఎస్ఐ విష్ణుకుమార్ తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు..కృష్ణయ్య యాదవ్, నాగరాజు యాదవ్ మధ్య తగాదాలు ఉన్నాయి. గతంలో నాగరాజు యాదవ్‌పై కృష్ణయ్య యాదవ్ దాడి చేశాడు. అది మనసులో పెట్టుకున్న నాగరాజు యాదవ్, కృష్ణయ్య యాదవ్ సోమవారం పెన్షన్ కోసం పులివెందులకు వచ్చి పాత మార్కెట్‌లో మద్యం సేవిస్తూ ఉన్న విషయాన్ని నాగరాజు గ్రహించి, అక్కడికి చేరుకొని దాడి చేశాడు. గాయపడిన కృష్ణయ్య యాదవ్‌ను పులివెందుల జిజిహెచ్ ఆస్పత్రికి తరలించారు. ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలి పారు. అంతకుముందు డిఎస్‌పి మురళీనాయక్, రూరల్ సీఐ రమణ ఆస్పత్రికి వెళ్లి సంఘటనపై ఆరా తీశారు.

కృష్ణయ్య యాదవ్‌తో వివరాలు తెలుసుకుంటున్న పోలీసులు

సమయపాలన పాటించని 'సబ్ రిజిస్ట్రార్' అధికారులు

రిజిస్ట్రేషన్ చేసేందుకు కాలయాపన.. లింకు డ్యాకుమెంట్ ఉన్నా మరిన్ని పత్రాలు కావాలంటున్న అధికారులు

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె సబ్ రిజిస్ట్రార్ అధికారులు సమయపాలన పాటించడం లేదు. రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయం వద్దకు వెళుతున్న ప్రజలు, రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు చాలా అవస్థలు పడుతున్నారు. సోమవారం సబ్ రిజిస్టర్ అధికారులు సమయపాలన పాటించక పోవడంతో రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయం వద్ద వేచి ఉన్న వారు ఓపిక నశించి ఒక్క సారిగా అధికారులపై మండిపడ్డారు. గంటల కొద్దీ కార్యాలయం వద్ద రిజిస్ట్రేషన్ కోసం ప్రజలు, రైతులు వేచి ఉన్నా అధికారులు మాత్రం సమయానికి రాకపోవడంతోపాటు తమ భూములను, స్థలాలను రిజిస్ట్రేషన్ చేసేందుకు కాలయాపన చేస్తు న్నారని అరో పించారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో బ్రోకర్ల హవా మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉందని బాధితులు పేర్కొం టున్నారు. బ్రోకర్లు చెప్పినట్లు అధికారులు నడుచుకొంటున్నట్లు తెలిసింది. బ్రోకర్లు చెప్పిన వారివి మాత్రమే రిజిస్ట్రేషన్లు చకచక జరుగుతున్నాయని పలువురు పేర్కొం టున్నారు. మిగతా వారివి రిజిస్ట్రేషన్ చేయాలంటే మరిన్ని పత్రాలను తహ శీల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లి తీసుకొస్తే చేస్తామని అధికారులు చెబు తున్నారని ప్రజలు, రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు వాపోతున్నారు. గతంలో అధికారులు రిజిస్ట్రేషన్లు చేసిన వాటిని కూడా ప్రస్తుతం ఉన్న అధి కారులు రిజిస్ట్రేషన్లు చేయడం లేదని మండ పడుతున్నారు. క్రయ విక్రయాలతోపాటు రిజిస్ట్రేషన్లు జరిగి లింకు డ్యాకుమెంట్లు ఉన్నా కార్యాలయాల చుట్టూ అధికారులు ప్రజలను, రైతులను తిప్పుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. మరోవైపు వేంపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అధికారుల తీరు వివాదాస్పదంగా మారింది. వాటాల దగ్గర కూడా కార్యా లయంలో పని చేస్తున్న అధికారుల మధ్య సమన్వయం లేనట్లు తెలిసింది. అధికారులు ఎవరికి అనుకూలంగా ఉంటే వాళ్లకు మాత్రమే రిజిస్టర్లు చేస్తున్నట్లు ప్రజలు, రైతులు ఆరోపిస్తున్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అధికారులపై మండిపడుతున్న ప్రజలు, రైతులు

ఎన్‌డిఎ అభ్యర్థికే వైసిపి మద్దతు : పిఆర్

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి

పజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థికే వైసిపి మద్దతు ఉంటుందని ఆ పార్టీ ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి తెలిపారు. స్థానిక వైసిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇండియా కూటమి అభ్యర్థి మర్యాదపూర్వకంగా వైసిపి అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డిని ఫోన్ ద్వారా మద్దతు కోరారని తెలిపారు. అందుకు జగన్మోహన్‌రెడ్డి ఇండియా కూటమి అభ్యర్థిని ప్రకటించక ముందే ఎన్‌డిఎ కూటమి అభ్యర్థికి మద్దతు ఇచ్చారన్నారు. ఆ మేరకు జగన్ ఇప్పుడు మీకు మద్దతు ఇవ్వలేమని ఇండియా కూటమికి సున్నితంగా చెప్పారన్నారు. స్థానిక బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి కడపలో ప్రెస్‌మీట్ పెట్టి బిజెపి అధిష్టానానికి వ్యతిరేకంగా, ఆ పార్టీకి చెడ్డ పేరు తీసుకువచ్చేలా మాట్లాడడం సరికాదన్నారు. బిజెపి పెద్దలు ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డిని అడగకుండా, ఆయన సూచనలు తీసుకోకుండా జగన్‌ను నేరుగా కోరడంతో ఆది నారాయణరెడ్డి అసహనానికి గురైనట్లు తెలుస్తోందన్నారు. వైసిపి మద్దతు తమకు అవసరం లేదని పచ్చి అబద్ధాలు చెబుతున్నారని పేర్కొన్నారు. ఆది నారాయణరెడ్డి వాస్తవాలను వక్రీకరించి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన జరగక ముందే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆలోచనతో ఏర్పడింది స్టీల్ ప్లాంట్ అన్నారు. ఆయన మరణం తర్వాత ఆయన కుమారుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జమ్మలమడుగు ప్రాంతంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం కావలసిన అన్ని రకాల అనుమతులను పొందారన్నారు. ఇప్పుడు అదే ప్లేస్‌లో స్టీల్‌ప్లాంట్‌ను కొనసాగిస్తూ ఉండడాన్ని వారే ఈరోజు కొత్తగా పెడుతున్నట్లు చెప్పుకోవడం ఏమిటని ప్రశ్నించారు. గండికోట, మైలవరం జలాశయాలకు కృష్ణా జలాలను తీసుకొచ్చేందుకు నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞం ఫలితమే అన్నారు. వీటిని కూడా ఇప్పుడు వారి ఖాతాలో వేసుకుంటున్నారని తెలిపారు. ప్రజలకు అన్ని విషయాలు తెలుసని అన్నారు. ఆడబిడ్డ నిధి పథకం ఇవ్వకుండానే సూపర్‌సిక్స్ సూపర్ హిట్ అని చెప్పుకోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం ప్రజల నాడిని తెలుసుకొని ముందుకు వెళితే భవిష్యత్తు ఉంటుందన్నారు. లేకపోతే 2029 ఎన్నికల్లో ఘోరంగా బుద్ధి చెబుతారని పిఆర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి గజ్జల లక్ష్మయ్య, గొరిగనూరు భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు గౌతమబోయిన గురుమూర్తి యాదవ్ పాల్గొన్నారు.

జెవివి జిల్లా నూతన కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

స్థానిక జెవివి కార్యాలయంలో కడప జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జెవివి కార్యాలయంలో జరిగిన మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర రామారావు, రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు దేవదత్తం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా షామీర్‌బాషా, ప్రధాన కార్యదర్శిగా శివరాం, సమతా కన్వీనర్‌గా రామసుబ్బమ్మను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బాల బయన్న, దేవదత్త, వెంకటసుబ్బయ్య, వెంకట రామరాజు, రఘు, బాషా, పి. మహేష్‌ను, కార్యదర్శులుగా రాజేష్, నరసింహారెడ్డి, ప్రసన్నకుమార్, డేవిడ్‌రాజ్, హాసింవల్లి, కిరణ్‌కుమార్‌ను, గౌరవాధ్యక్షులుగా ప్రొఫెసర్ వెంకట్రామిరెడ్డి, డాక్టర్ రాజా వెంగల్‌రెడ్డి, రఘునాథరెడ్డి, గౌరవ సలహా దారులుగా కుమారస్వామిరెడ్డి, రామచంద్రారెడ్డి, గోపీనాథ్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా పదిమందిని.. విద్య, ఆరోగ్యం, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ, యూత్, సాహిత్యం, సాంస్కృతిక సబ్ కమిటీ కన్వీనర్, కో-కన్వీనర్లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్య, ఆరోగ్యం, పర్యావరణ రంగాల్లో కృషిని పెంచుతామన్నారు. సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు జిల్లా కార్యవర్గం కృషి చేస్తుందన్నారు.

జెవివి కడప జిల్లా నూతన కార్యవర్గం

ఇత్తడి పరిశ్రమ అభివృద్ధికి కృషి : పీడీ

చాపాడు (మైదుకూరు) : వనిపెంట ఇత్తడి పరిశ్రమ అభివృద్ధికి డిఆర్‌డిఎ తరఫున కృషి చేస్తామని డిఆర్‌డిఎ పీడీ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. మైదుకూరు మండలంలోని వనిపెంటలో సోమవారం ఆమె పెన్షన్ల పంపిణీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక పెన్షన్లలో భాగంగా 1వ తేదీనే పెన్షన్ లబ్ధిదారులందరికీ పంపిణీ చేస్తామన్నారు. నోటీసులు మంజూరైన వికలాంగులకు సెప్టెంబర్‌కు సంబంధించి పెన్షన్ పంపిణీ చేశామన్నారు. అనంతరం వనిపెంట ఇత్తడి పరిశ్రమను ఆమె పరి శీలించారు. వెలుగు సంఘాల ద్వారా ఇత్తడి అమ్మకాలకు ప్రాధాన్యత ఇస్తా మన్నారు. ఎపిఎం జయరాజు, పంచాయతీ కార్యదర్శి ప్రతాప్, పాల్గొన్నారు.

వేగంగా అభివృద్ధి పనులు

ఎర్రగుంట్ల : పట్టణంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగరాజు తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం నాగరాజు, ఎంసి కొండయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలలలోనే పట్టణ అభివృద్ధికి అనేగా పనులకు శ్రీకరం చుట్టిందన్నారు. ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, భూపేష్ సుబ్బరామిరెడ్డిఎర్రగుంట్లపై ప్రత్యేకశ్రద్ధ పెట్టారన్నారు. గండికోట ప్రాజెక్టు నుంచి పట్టణానికి రూ.139 కోట్లతో తాగునీటి పైప్‌లైన్ పనులు జరుగుతున్నాయన్నారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు సంజీవరెడ్డి, టిడిపి జిల్లా మైనారిటీ సెక్రటరీ పెద్దసేట్, టిడిపి నాయకులు కొండారెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

అన్నం వడ్డిస్తున్న రఘునాథరెడ్డి ఆయన కుటుంబ సభ్యులు

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - చక్రాయపేట

వేంపల్లి సమీపంలో ఉన్న మదర్‌థెరిసా అనాథ వృద్ధాశ్రమంలో సోమవారం సాయంత్రం మారెళ్ల మడక గ్రామానికి చెందిన బొజ్జ రఘునాథ్‌రెడ్డి తన సతీమణి ధనమ్మ మూడో వర్ధంతిని పునస్కరించుకుని అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ నిరాశ్రయులకు తమ వంతు సహాయ సహకారాలు అందించినప్పుడే సమాజం సుఖశాంతులతో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులతోపాటు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం సహాధ్యక్షులు రామాంజనేయ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు నరసింహులు పాల్గొన్నారు.

అల్లాడుపల్లె దేవళాలులో..

చాపాడు : అల్లాడుపల్లె వీరభద్ర స్వామి దేవాలయ ఆవరణలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవ కమిటీ చైర్మన్ పెరుగు వీరనారాయణ యాదవ్, ఇఒ శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి పల్లకీసేవ చేశారు. బద్రిపల్లి సర్పంచ్ గుత్తి మల్లేశ్వరి టిడిపి యువ నాయకుడు దీక్షిత్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్ర మంలో ఉత్సవ కమిటీ సభ్యులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

జనసేనలో చేరిన మాజీ సర్పంచ్ చలపతి

ప్రజాశక్తి - వేంపల్లె

ఇడుపులపాయ మాజీ సర్పంచ్ పోతిరెడ్డి చలపతి జనసేనలో చేరారు. అదివారం విశాఖపట్నంలో ఉన్న జనసేన నాయకుడు బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో చేరారు. ఇడుపులపాయ పంచాయతీ పరిధిలో కాపు వర్గానికి చెందినవారు ఎక్కువగా ఉన్నారని, చలపతి జనసేనలో చేరడంతో వైసిపికి బీటలు పడ్డాయని పలువురు పేర్కొం టున్నారు. వైసిపి ప్రభుత్వ పాలనలో స్థానిక నాయకులతో అన్యాయం జరగడంతో జనసేనలో చేరినట్లు పోతిరెడ్డి చలపతి తెలిపారు.

హామీలు సూపర్‌హిట్ అనడం హాస్యాస్పదం

- పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

సూపర్‌సిక్స్ హామీలు సూపర్‌హిట్ అని టిడిపి కూటమి నాయకులు పదేపదే చెప్పుకోవడం హాస్యాస్పదమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చేదానికి ప్రధాన కారణం సూపర్‌సిక్స్ హామీలే అన్నారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు కావస్తున్నా ఆ హామీల్లో ప్రధానమైనవి ఇంకా అమలుకు నోచుకోలేదని విమర్శించారు. నిరుద్యోగ భృతి అమలు చేయ లేదన్నారు. అక్టో బర్ నుంచైనా ఆ హామీని బకా యిలతో సహా అమలు చేయా లని తులసిరెడ్డి డిమాండ్ చే శారు. ఆడబిడ్డ పథకం, 50 ఏళ్లకే ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు ఇస్తా నని చెప్పిన పెన్షన్ అమలు చేయా లని కోరారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి తల్లికివందనం పెండింగ్ బకాయిలను కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఆర్థిక అక్షరాస్యతే జీవన ప్రగతికి నాంది

చాపాడు : సైబర్ నేరగాళ్ల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని హెర్డ్స్ కో-ఆర్డినేటర్ కె.ఉదయ్ కుమార్ సూచించారు. మండల పరిధిలోని శ్రీరాములపేటలో సోమవారం హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ వారి సౌజన్యంతో డిజిటల్ లావాదేవీలు, సైబర్ క్రైమ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వెలుగు సిసి సురేంద్ర, హెర్డ్స్ సంస్థ అధ్యక్షుడు పి.కృష్ణయ్య యాదవ్, వెలుగు సిసి జీవన్, సచివాలయ సర్వేయర్ లక్ష్మణ్, పొదుపు సంఘాల మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కె.ఉదయ్‌కుమార్

మహారాజశ్రీ గౌరవ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, సిద్ధవటం

O.S.No. 87/2024

చింతకుంట క్రిష్ణారెడ్డి, తండ్రి సి.పుల్లారెడ్డి, వయస్సు 52 సం॥లు, హిందూ, ప్రైవేట్ ఉద్యోగి, పర్మనెంటు చిరునామా డోర్ నెం.8/52-1, ద్వారకానగర్, మన్నూరు, రాజంపేట టౌన్ & మండలం, అన్నమయ్య జిల్లా. ...వాది

Vs

పొట్టేటి చిన్న వెంకటసుబ్బారెడ్డి, తండ్రి పి.సోమయ్య ఉరఫ్ సోమిరెడ్డి, వయస్సు 57 సం॥లు, వ్యవసాయం, నివాసి అమ్మవారి పల్లె గ్రామం, మండపంపల్లి పోస్టు, ఒంటిమిట్ట మండలం, వై.యస్.ఆర్. కడప జిల్లా. ...ప్రతివాది నెం.1

నోటీసు

పై నెంబరు గల దావాలో ప్రతివాది నెం.1 అయిన నీ పైన ఆస్థిపై పరిహారం కోసం వాది సివిల్ దావాను దాఖలు చేసియున్నారు. కనుక నీవు నోటీసులు తీసుకొనకపోవడం వలన రాజశ్రీ కోర్టు వారు నోటీసును పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఆదేశించియున్నారు. కావున 19.09.2025 తారీఖున ఉదయం 10.30 గం॥లకు పై తెలిపిన కోర్టు యందు నీవు గానీ, నీ తరపున వకీలు గానీ, హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెయును. లేనంతట మీ పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది: 19.09.2025

కె. బబిత
న్యాయవాది, కడప.
సెల్ : 9908335523.

మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా జడ్జి, కడప వారి కోర్టులో

E.P.No. 1/2024
R.O.C.No. 408/2019

మైనర్స్ శ్రీరామ్ ట్రాన్స్ పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్, బద్వేల్. ...D.Hr.

Vs

1. వరపల్లి ఉమా,
2. కె.సురేష్ కుమార్ ...J.Drs.

పై ఇ.పి.లో జె.డి.ఆర్. నం.2 కు పక్షముగా ముఖ్యముగా ఆర్డర్ 21 రూల్ 48 సిపిసి నోటీసు

J.Dr.No.2 కె.సురేష్ కుమార్, S/o కె.వెంకటసుబ్బయ్య, Resident of D.No.5/12 నర్సపురం గ్రామం, ఎ.కాశినాయన మండలం, వైఎస్ఆర్ కడప జిల్లా.

అను మీ మీద D.Hr. కంపెని తనకు డిక్రీ ద్వారా రావలసిన ఇ.పి. మొత్తమును రాబట్టుకొనుటకు గాను U/o 21R48 CPC క్రింద మీయొక్క జీతము జప్తు చేసి, తదుపరి కోర్టు కు తెప్పించుకొనుటకు గాను పై ఇ.పి. సలుపగా సద్దురు ఇ.పి.లో మీ యొక్క హాజరుకు గాను 15/09/2025 తేదీన వాయిదా వున్నది.. కావున సదురు 15/09/2025 వ తేదీ ఉదయం 10.30 గంటలకు మీరు నేరుగా గానీ, వకీలు ద్వారా గానీ, రాజశ్రీ పై కోర్టు నందు హాజరై మీకు ఏదైన ఆక్షేపణలు/అభ్యంతరాలు వున్నా యెడల కోర్టు వారికీ తెలుపుకోనంతట పై ఇ.పి.ని మీ పరోక్షముగా తీర్మానించెదరు. .

//రాజశ్రీ కోర్టు వారు ఉత్తర్వుల మేరకు//

డి. రామాంజనేయులు,
డి.హెచ్.ఆర్. వకీలు, కడప.

అల్లాడుపల్లె వద్ద రోడ్డుపైకి చేరుతున్న పొలాల నీరు

కాలువల్లేక రోడ్డుపైకి పంట పొలాల నీరు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని అల్లాడుపల్లె వీరభద్ర స్వామి దేవస్థానానికి వెళ్లే రోడ్డుపై పంట పొలాల నీరు పారుతోంది. ఆ దారిన వెళ్లాలంటే ప్రజలు, వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. పంట పొలాల్లో ఎక్కువైన నీరు ప్రవహించేందుకు కాలువల్లేక రోడ్డుపై పారుతున్నాయి. బురద నీరు రోడ్డు పైకి చేరడంతో అల్లాడుపల్లెకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బురద అధికంగా ఉండడంతో ద్విచక్ర వాహనాల వారు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ మార్గాన అల్లాడుపల్లె, శ్రీరాముల పేట, పెద్ద గురువులూరు, చిన్న గురువులూరు, ఇతర గ్రామాల ప్రజలు నిత్యం ప్రయాణిస్తుంటారు. అధికారులు రోడ్డు పైన పొలాల్లోని నీరు చేరకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మంచినీటి పైప్‌లైన్ల గుర్తింపు

ప్రజాశక్తి - చాపాడు

ప్రొద్దుటూరు - మైదుకూరు ప్రధాన రహదారి రోడ్డు విస్తరణకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని పలు గ్రామాలలో పంచాయతీకి సంబంధించిన మోటర్లు పైపులైన్లు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఆ మేరకు సోమవారం ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ మహమ్మద్ రోడ్డు వెంట ఉన్న గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ప్రధాన రహదారిని 6 మీటర్లు విస్తరిస్తున్నారని తెలిపారు. ఈ విస్తరణలో పల్లవోలు, చాపాడు, పుల్లారెడ్డి నగర్, విశ్వనాథపురం గ్రామాల వద్ద మంచినీటి పథకాలకు సంబంధించిన బోర్లు, పైపులైన్‌లు తొలగించాల్సి వస్తోంది. రోడ్డు నుంచి 6 మీటర్ల పరిధిలో ఉన్న పైపులైన్‌లను గుర్తించి అధికారులకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. పుల్లారెడ్డి నగర్ వద్ద బోరు, పైపులైన్ తొలగించి నూతనంగా ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో బద్రిపల్లె పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, ప్రజలు పాల్గొన్నారు.

పైపులైన్ కొలతలు వేస్తున్న ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ మహ్మద్

పలుచోట్ల వినాయక లడ్డూలు వేలం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

దూదేకుల కులాయప్ప బ్రదర్స్ వినాయకుని లడ్డు వేలం పాటలో రూ.55 వేలకు దక్కించుకున్నారు. సోమవారం స్థానిక నాగులకట్టలో వినాయకుని నిమజ్జనానికి ముందు లడ్డూ, లక్ష్మిమాలను వేలం వేశారు. దూదేకుల కుల్లాయప్ప బ్రదర్స్ లడ్డూతో పాటు లక్ష్మిమాలను రూ.19,500 కైవసం చేసుకున్నారు. సాయంత్రం పెద్దముడియం వద్ద కుందూ నదిలో గణనాథుని నిమజ్జనం చేశారు.

పులివెందుల రూరల్ : పులివెందుల పట్టణంలోని రాఘవేంద్ర స్వామి వీధిలో ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ మండపం వద్ద లడ్డూ వేలంపాట సోమవారం నిర్వహించారు. వేలం పాటలో పెద్ద లడ్డూ రూ.65,000కు చెన్నూరు కార్తీక్, ఆదిరెడ్డి దక్కించుకున్నారు. చిన్న లడ్డూని రూప రూ. 31,500కు దకిచ్చుకున్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు మెగా రక్తదాన శిబిరం

పులివెందుల రూరల్ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఉదయం స్థానిక భాకరాపురం ఆడిటోరియంలో వైఎస్ కుటుంబ సభ్యులు, వైసిపి ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించి, ఘనంగా నివాళి అర్పించనున్నట్లు పులివెందుల మున్సిపల్ వైసిపి ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుల సంఘాల, అనుబంధ సంఘాలు, పులివెందుల ప్రజలు తప్పక పాల్గొని విజవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

కుక్కల దాడిలో 25 గొర్రెలు మృతి

ప్రజాశక్తి - వేముల

చింతల జూటూరు గ్రామంలో వీధి కుక్కల దాడిలో సోమవారం సాయంత్రం 25 గొర్రెలు, పొట్టేలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన రామసుబ్బారెడ్డి, పుష్పరాజు, రామాంజనేయులు గ్రామ సమీపంలో జీవాలను దొడ్డిలో ఉంచి మేపేవారు. సాయంత్రం 4 గంటల సమయంలో కుక్కలు దాడి చేసి కొన్నింటిని చంపేశాయి. తమకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందని బాధితులు వాపోయారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. నష్టపరిహారం చెల్లించాలని, వీధి కుక్కలపై పంచాయతీ అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.P.No. 39/2025

తలారి వెంకటేసు, వయస్సు 38 సం॥లు, తండ్రి టి.వెంకటేసు, హిందు, కూలి, సాకిన్ డోర్‌నెం.1-88, బస్టాండ్ వీధి, కొండసుంకేసుల గ్రామం, పెద్ద ముడియం మండలం, కడప జిల్లా. ...పిటిషనరు

Vs

R1. పీర్ల బాష, వయస్సు 36 సం॥లు, తండ్రి పి.ఫకృద్దిన్, ముస్లిం, వ్యవసాయం.
R2. బుక్కిరెడ్డి గారి చక్రపాణి రెడ్డి, వయస్సు 40 సం॥లు, తండ్రి బి.పెద్ద చిన్నారెడ్డి, హిందు, వ్యవసాయం.
R3. బుక్కిరెడ్డి గారి సుధీర్ రెడ్డి, వయస్సు 39 సం॥లు, తండ్రి బి.భాస్కర్‌రెడ్డి, హిందు, వ్యాపారం మరియు వ్యవసాయం.
R4. నారిగాల్ల మూగెమ్మ, వయస్సు 70 సం॥లు, భర్త ఎన్.పకీర, హిందు, వ్యవసాయం.
R5. చాకలి చన్ని గురప్ప, వయస్సు 43 సం॥లు, తండ్రి సి.నడిపి గురప్ప, హిందు, వ్యాపారం, సాకిన్ కల్వటాల గ్రామం, పెద్దముడియం మండలం, కడప జిల్లా.
R6. కోట శివశంకర్ రెడ్డి, వయస్సు 43 సం॥లు, తండ్రి కె.అంకిరెడ్డి, హిందు, వ్యాపారం.
R7. తలారి వెంకట లక్షుమ్మ @ కుంటి వెంకట లక్షుమ్మ, వయస్సు 40 సం॥లు, D/o టి.చిన్న వెంగన్న, హిందు, వ్యవసాయం.
R8. లక్కం సుబ్బారెడ్డి, వయస్సు 37 సం॥లు, తండ్రి ఎల్.పుల్లారెడ్డి, హిందు, వ్యవసాయం, మరియు వ్యాపారం.
R9. మూల ప్రకాశ్ రెడ్డి, వయస్సు 38 సం॥లు, తండ్రి ఎమ్.శివారెడ్డి, హిందు, వ్యవసాయం మరియు వ్యాపారం సాకిన్ కోటపాడు గ్రామం, కొలిమిగుండ్ల మండలం, కర్నూలు జిల్లా.
R10. చీకటి సీమక్క, వయస్సు 45 సం॥లు, భర్త సి.వాసు, హిందు, వ్యవసాయం.
R11. మచ్చురి శీతారాముడు, వయస్సు 50 సం॥లు, తండ్రి ఎమ్.చిన్న సంజీవరాయుడు, హిందు, కోళ్ళఫామ్ వ్యాపారం.
R12. మచ్చురి పెద్దక్క, వయస్సు 50 సం॥లు, భర్త ఎమ్.చిన్న హనుమయ్య, హిందు, గృహిణి.
R10 to 12. అందరూ సాకిన్ పేరుసోముల గ్రామం, సంజామల మండలం, కర్నూలు జిల్లా.
R13. తలారి వెంకటేసు, వయస్సు 46 సం॥లు, తండ్రి టి.చిన్న నల్ల గంగన్న, హిందు, వ్యాపారం.
R14. కోట పార్వతి, వయస్సు 46 సం॥లు, భర్త కె.మోహన్ రెడ్డి, హిందు, గృహిణి, వ్యవసాయం.
R1 to 4, 6 to 8,13,14. అందరూ సాకిన్ కొండసుంకేసుల గ్రామం, పెద్దముడియం మండలం, కడప జిల్లా. ...రెస్పాండెంట్స్

రెస్పాండెంట్ 1 టు 14 లకు నోటీసు

పిటిషనరు పైన తెలిపిన రెస్పాండెంట్స్ అయిన మీ పై పైన తెల్పిన కోర్టు యందు ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని పై నెంబరు **I.P.**ని దాఖలు చేసియున్నాడు. అట్టి **I.P.** నందు పై రెస్పాండెంట్స్ అయిన మీకు ఎవ్వరికైననూ ఆక్షేపణలు ఉన్న యెడల, మీరు పై కోర్టు వారి ఎదుట 09.09.2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు ఖుద్దున గాని, వకీలు ద్వారా గాని హాజరయి ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు లేనియెడల పై **I.P.**ని మీ పరోక్షముగ తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది: 09.09.2025

//కోర్టు వారి ఉత్తర్వు మేరకు//

వి. లాలు సాహెబ్, B.A.,B.L.,
అడ్వకేట్, ప్రొద్దుటూరు.